క్లుప్తంగా

బిల్లాల్ మజీద్‌లో ఇఫ్తార్



జనగామ: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డున ఉన్న బిల్లాల్ మజీద్‌లో శనివారం బిలాల్ నౌ జవాన్ కమిటీ ఆధ్వర్యాన ఇఫ్తార్ పార్టీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హమీద్ బాసిత్ నసీర్, మజీద్ హనీఫ్, షాన్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

జనగామ రూరల్: వరంగల్ పర్యటన నేపథ్యంలో శనివారం రాత్రి జనగామకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీని అడ్వకేట్ జామాల్ షరీఫ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్‌ను జిల్లాలో అన్ని మజీద్‌ల వద్ద రంజాన్‌ను పురస్కరించుకొని నమాజ్‌కు అనుకూలంగా పనులు చేయించాలని కోరారు. గ్రామాల్లోని వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ



రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన విద్యుత్ (ఆర్టిజన్) కార్మికుడు బర్మ రవి (51) ప్రమాదశాత్తు ఇటీవల విద్యుదాఘాతంలో మృతి చెందిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏడీఏ సీహెచ్ శ్రీధర్ మండల విద్యుత్ అధికారులతో కలిసి శనివారం వెల్ది గ్రామానికి చేరుకొని రవిచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ స్నేహితుడైన రవి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట లైన్ ఇన్‌స్పెక్టర్ పి.వేణుగోపాల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, పాల్గొన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన తూడి ఎల్లమ్మ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య సంఘం నాయకులతో కలిసి నిడిగొండకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులు కొమ్మగళ్ల కృష్ణ, తూడి అంజయ్య, తూడి సమ్మయ్య, తిప్పారపు ప్రకాష్, గొల్లూరి మల్లయ్య, భిక్షపతి, యాదగిరి, శంకర్, బాలరాజు, కృష్ణ, ఎల్లేష్, యాదగిరి, వెంకటయ్య, స్వామి, యాదగిరి, మహేందర్, శ్రీను, మనోహర్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పర్యటనకు తరలిరండి



కొడకండ్ల: దేవరుప్పుల మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వస్తున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటలకు సాగు నీరందించడంలో ప్రభుత్వం విఫలమవడంతో రైతుల పంటలు ఎండిపోయి దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, రైతులకు అండగా నిలిచేందుకు పంటల పరిశీలనకు కేసీఆర్ రానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేయాలని పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పనిచేయాలని, కొందరు వ్యక్తుల కోసం కాదన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితర ఏఐసీసీ నాయకులు స్వయంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా కొందరు నియోజవకర్గ నాయకులు పార్టీ అధిష్టానానికి వ్యతిరేకంగా కడియం శ్రీహరిని తీసుకోవద్దని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఎవ్వరికి వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చినా గెలుపుకోసం పనిచేయాలని, అధిష్టానానికి వ్యతిరేకంగా మాట్లాడితే ధిక్కరించినట్లే అవుతుందని ఆయన పేర్కొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో.. ఏపీఎం కుమారస్వామి



చిల్పూరులో.. తహసీల్దార్ సరస్వతి



దేవరుప్పుల: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ మొగులప్ప



దళారులను ఆశ్రయించొద్దు

సాక్షి నెట్‌వర్క్: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను ఆశ్రయించొద్దని పలువురు అధికారులు అన్నారు. పలు మండలాల్లోని గ్రామాల్లో ఐకేపీ, గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి తాలు, మట్టిపెళ్లలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యమైన ధాన్యానికి మెరుగైన ధర లభిస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీఆర్‌డీఓ మొగులప్ప, తహసీల్దార్లు, ఐకేపీ ఏపీఎంలు, వీఓఏలు గ్రామైక్య, హమాలీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: హన్మంతాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం మాదారపు రవి



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో.. తహసీల్దార్ ఆంజనేయులు



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో.. తహసీల్దార్ యుగేందర్

విలువలతో కూడిన విద్యనందించాలి



వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, అతిథులు

జనగామ: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పి.వెంకట్ రెడ్డి, ప్రముఖులు ఎండీ జె.రహమాన్ అన్నారు. శనివారం జనగామ కాన్సెప్ట్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ నిమ్మ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేవలం విజ్ఞానమే కాకుండా, ఆట పాటలతో విద్యను అందజేయాలని సూచించారు. గిజుభాయి ఫౌండేషన్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎం.నటరాజ్, ప్రిన్సిపాల్ నిమ్మ రూపాదేవి, వైస ప్రిన్సిపాల్ మడికొండ యాదగిరి, గిజుభాయ్ ఫౌండేషన్ ప్రతినిధి జీవిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పాలకుర్తి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమేశ్

పాలకుర్తి/జఫర్‌గఢ్: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, కాసోజు సమ్మయ్య చారి, డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యాన ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్, జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి సమక్షంలో శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఈరవెన్ను గ్రామం ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ అనుముల ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు ఉప్పలయ్య, సహకార బ్యాంకు డైరెక్టర్ గాదరి కాంతమ్మ తదితరులు ఉన్నారు. కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్‌లు పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ గడ్డం రాజుగౌడ్ నేతృత్వంలో ఆరూరి రమేశ్ సమక్షంలో పలువురు బీజేపీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకుడు బుర్ర తిరుపతిగౌడ్ పాల్గొనగా మాజీ వార్డు సభ్యులు పులి రాజుగౌడ్, బీఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నాయిని యాదగిరిగౌడ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

'పార్టీ వీడిన వ్యక్తుల పెత్తనం తగదు'



దేవరుప్పుల: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని వీడిన వ్యక్తులు అధికారం రాగానే తిరిగి పాత పదవుల పేరిట ఇష్టానుసారంగా పెత్తనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ కడవెండి గ్రామ అధ్యక్షుడు చెన్నూరు రాంబాబు అన్నారు. శనివారం రాత్రి కడవెండిలో ఆయనతోపాటు పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ ఓటమి కోసం పనిచేసిన వ్యక్తులకు పార్టీ నిబంధనలు ఉల్లంఘించి బేషరతుగా అజమాయిషీ కొనసాగేలా మండల నాయకులు అవకాశం కల్పించచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొడగాని సోమనర్సోజీ, , మాసంపెల్లి మహేందర్‌జీ, భాషిపాక ఎల్లయ్య, మైనాల మల్లాజీ, పెద్ది రమేష్, గుడెల్లి యాదగిరి. జెరిపోతుల కిష్టయ్య, సుడిగెల నరేష్, చిరునాగుల ఐలయ్య, కాసగాని యాదగిరి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

కొడకండ్ల: మండలంలోని పెద్దబాయితండాలో నెలకొన్న తాగునీటి సమస్య స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి చొరవతో పరిష్కారమైందని గిరిజనులు తెలిపారు. మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రెండు రోజుల క్రితం తండాకు వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజనులు మొర పెట్టుకొన్నారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ అధికారులను సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో పాటు దగ్గరుండి పనులు చేయించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ సూచించారు. స్థానికంగా ఉన్నటువంటి తాగునీటి బోరు ద్వారా పైపులైన్‌ను శనివారం ఏర్పాటు చేసి నీటి సరఫరాను చేపట్టారు. మంచినీటి సమస్యపై సత్వరం స్పందించి పరిష్కరించిన ఎమ్మెల్యేకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేట గ్రామ సమీపంలోని నాగేంద్ర సహిత శివాలయం గుడిబండ వద్ద నూతనంగా నిర్మించనున్న మెట్టు అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు, దాతలు, అర్చకులు చొల్లేటి రాజేశ్వరశర్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్, జయశ్రీ

లింగాలఘణపురం: బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరుతున్న కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ జయశ్రీ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ కడియం శ్రీహరిని బీఆర్ఎస్‌లో చేర్చుకొని ఉపముఖ్యమంత్రిని, ఎమ్మెల్సీని చేశారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యకర్తలంతా కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించారని, అలా అనేక పదవులను అనుభవించి పార్టీకి మోసం చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న శ్రీహరి నిజాయితీ పరుడైతే రాజీనామా చేయాలని అన్నారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సంపత్, ఎంపీటీసీ సిద్దు, రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరిస్వామి, నాయకులు ఉపేందర్‌రెడ్డి, మధు, మహేశ్, పూర్ణచందర్, శ్రీహ రి, రాహుల్, శ్రీనివాసు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో శనివారం మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు జనగాం యాదగిరి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి మాట్లాడారు. కడియం శ్రీహరిపై విమర్శలు చేశారు. రాజనబాబు, రంగు రవి, అలుగు అశోక్, క్రాంతి, ఎడ్ల శ్రీను, మంతెన రాజు, మామిడాల సంపత్‌రెడ్డి, గాలి ప్రవీన్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న రవి



రఘునాథపల్లి: మాట్లాడుతున్న జగదీష్‌చందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లోకి తీసుకోవాలనే నిర్ణయంపై అధిష్టానం పునరాలోచించాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడియం శ్రీహరిది మొదటి నుంచి మాదిగలను అణగదొక్కిన చరిత్ర అని, గత 30 ఏళ్లలో నియోజవకర్గంలో ఏ మాదిగ నాయకుడిని ఎదగనివ్వలేదన్నారు. కడియంను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని అన్నారు. వరంగల్ పార్లమెంట్ టికెట్ మాదిగ బిడ్డ అయిన సింగపురం ఇందిరకే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు మాజీ జెడ్పీటీసీ గుర్రం యాదగిరి, ఎంపీటీసీ సింగపురం దయాకర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసం చేయడం కడియం నైజం

రఘునాథపల్లి: మోసం చేయడం కడియం నైజమని.. బిడ్డను కాంగ్రెస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలపాలనుకుంటోన్న కడియం శ్రీహరి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సింగపురం ఇందిరకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో కలిసి కాంగ్రెస్‌లోకి వెళ్లనున్న నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షతన జరిగి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు కడియం అవసరం లేదన్నారు. కడియంకు వ్యతిరేకంగా నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌లో వేలాది మందితో ఏర్పాటు చేయనున్న సమావేశానికి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, కావటి భాస్కర్, మంద రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కడియం రావడం సరికాదు

జఫర్‌గఢ్: కాంగ్రెస్ పార్టీలోకి కడియం శ్రీహరి రావాలనుకోవడం ఏమాత్రం సరికాదని ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య, పార్టీ మండల అధికార ప్రతినిధి ఎండీ ముక్తార్‌అలీ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సంపద, పదవుల కోసం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని విమర్శించారు. నాయకులు భాష, దాట్ల ఆశోక్, వాసం యాకయ్య, మర్రి సుదీర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరు: రాజకీయ మోసాలు చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్యలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని పార్టీ అధిష్టానాన్ని కాంగ్రెస్ మండల నాయకులు కోరారు. మండల కేంద్రంలో నాయకులు తీగల మహేందర్, గడ్డమీది సురేష్ మాట్లాడారు. ఎంపీటీసీలు పాశం శిరీషసురేష్, భూక్య యాదగిరి, బాలరాజు పాల్గొన్నారు.

అన్యాయం చేయొద్దు..

లింగాలఘణపురం: అధికారం లేకున్నా పదేళ్ల పాటు పార్టీలో ఉంటూ కష్టపడి పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం చేయొద్దని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్యే కడియంశ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ సదానందం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధిష్టానం పార్టీ బలోపేతానికి ఏ నిర్ణయమైన తీసుకున్న స్థానికంగా కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీని కాపాడి, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరకు తగిన స్థానం కల్పించాలని కోరారు. కడియం గో బ్యాక్ అంటూ.. నినాదాలు చేశారు. సమావేశంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రమేష్, యూత్ అధ్యక్షుడు సంపత్, మాజీ సర్పంచ్‌లు విజయ్‌మనోహర్, భాస్కర్, దేవస్థాన చైర్మన్ మూర్తి, బిట్ల ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, మహిళ విభాగం అధ్యక్షురాలు శ్రీలతారెడ్డితో పాటు సుమారు వందమందికి పైగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్



తరిగొప్పుల: ర్యాలీ తీస్తున్న క్రైస్తవులు



స్టేషన్‌ఘన్‌పూర్: ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

తరిగొప్పుల: గుడ్ ఫ్రైడే, ఈస్టర్ డే పర్వదినాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాపిస్టు చర్చ్ తల్లి సంఘం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జీవన, మరణ, పునరుథ్థానను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మత గురువులు పీటర్, సంఘం బాధ్యులు కాత దేవదానం, చెన్నూరి సత్యానందం, ఎడ్ల నవీన్, పాస్టర్ జాన్ పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో పాస్టర్ల ర్యాలీ

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీస్తును స్తుతిస్తూ మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో పాస్టర్లు ర్యాలీ చేపట్టారు. క్రైస్తవుల ఆరాధ్యదైవమైన ఏసుప్రభును కీర్తిస్తూ శివునిపల్లి నుంచి ఘన్‌పూర్ పట్టణంలోని రోమన్ క్యాథలిక్ చర్చి వరకు రన్ ఫర్ జీసెస్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కందుకూరి దేవవరం మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం క్రీస్తు గుడ్‌ఫ్రైడే రోజున మరణించి సమాధి చేయబడి మూడు రోజుల అనంతరం పునరుథ్థానం చెందుతారన్నారు. నేడు ఈస్టర్ రోజున ప్రభు మరణాన్ని జయించి తిరిగి వస్తారని, క్రీస్తు అందరివాడని, ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలన్నారు. సంఘం కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి ఫిలిప్స్, కేసీ జాన్‌బన్నీ, ఆగస్టీన్, ఎం.బాలస్వామి, ఈ.కుమార్, టిక్నా, జాన్, తిమోతి, ప్రభురాజ్, రత్నం, అబ్రహం, చార్లెస్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైభవాన్ని చాటాలి



కాంగ్రెస్‌లో చేరిన వారితో ఝూన్సీరెడ్డి

దేవరుప్పుల: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైభవాన్ని చాటాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అఖిల గార్డెన్‌లో నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఝూన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు డీసీసీబీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, బీసీ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది



విజేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న శ్రీపాల్‌రెడ్డి

జఫర్‌గఢ్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిల్కూరి విజేందర్‌రెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీపాల్‌రెడ్డి హాజరై విజేందర్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, ఎస్ ఎల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సీతారామయ్య, సధానందంతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికి బీఆర్ఎస్ నాయకుల మద్దతు



ఎమ్మెల్యే కడియం శ్రీహరితో నాయకులు

లింగాలఘణపురం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరనున్న నేపథ్యంలో శనివారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి మద్దతు తెలిపారు. వీరిలో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గణపతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, క్లెం పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, లింగాలఘణపురం పీఏసీఎస్ డైరెక్టర్ బాలరాజు, క్లెం ఎంపీటీసీ మార్పు కృష్ణవేణి శ్రీనివాసురెడ్డి, నెల్లుట్ల మాజీ సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, మాణిక్యాపురం మాజీ సర్పంచ్ విజయ్‌భాస్కర్, నాయకులు అంతగల్ల రాంచందర్, ఆంజనేయులు, గొరిగె మల్లయ్య, వంగ నాగరాజు, నర్సింహులు, నాగరాజు, సోమిరెడ్డి, మోహన్‌రెడ్డి, మర్రి భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరంతా ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

బీఆర్ఎస్‌ను వీడం.. కేసీఆర్‌తోనే పయనం



మాట్లాడుతున్న రమేష్‌యాదవ్

రఘునాథపల్లి: స్వార్థ ప్రయోజనాల కోసం ఎవరో పార్టీని వీడినా.. తాము తెలంగాణ తెచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌తోనే తమ పయనమని పలువురు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కడియం కాంగ్రెస్‌లోకి వెళ్లనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుంచి పని చేశామని, బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదన్నారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, ఎంపీటీసీ శాగ నాగరాజు, నామాల బుచ్చయ్య, ముసిపట్ల విజయ్, దొనికల రమాదేవి, శివరాత్రి రాజు, బొంగు ఐలయ్య, శాగ సురేష్, బాలు, గన్నోజు మధు, పండుగ ప్రేమ్, దామెర వెంకన్న, జోగు శ్రీకాంత్, కొండ అశోక్, నాగేష్, అశోక్, నాగయ్య, రాజు పాల్గొన్నారు.


సంక్షిప్త సమాచారం

ఎఫ్‌టీఎల్ ఏర్పాటుపై పరిశీలన



లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల పెద్ద చెరువుకు ఎఫ్‌టీఎల్ ఏర్పాటుకు శనివారం నీటిపారుదల శాఖ ఏఈలు లక్ష్మణ్, పూర్ణచందర్‌తో పాటు సర్వేయర్ సంపత్ పరిశీలించారు. ఫంక్షన్ హాల్‌కు సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం, సీలింగ్ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో సీపీఎం నాయకులు అడ్డుకోవడం తదితర అంశాలపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మౌఖిక ఆదేశాల మేరకు చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. త్వరలో హద్దులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఘనంగా ఎల్లమ్మ పండుగ



కొడకండ్ల: మండలకేంద్రంలోని వడ్డెర సామాజిక వర్గానికి చెందిన శివరాత్రి వంశీయుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆచార సాంప్రదాయాలకనుగుణంగా ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించి సల్లంగా చూడాలని ఎల్లమ్మ తల్లిని వేడుకొన్నారు.

వాహనాల తనిఖీ

జఫర్‌గఢ్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జఫర్‌గఢ్ శివారులోని నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు చెక్‌పోస్టును సందర్శించడంతో పాటు వాహనాల తనిఖీని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ బాబుతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకులు

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. గంగరబోయిన మహేందర్, బందారం క్రాంతికుమార్, కర్రె నరేష్, నల్ల అశోక్‌కుమార్ ఉన్నారు.

నేడు బీజేపీ సన్నాహక సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ కేంద్రంలోని మా గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు బీజేపీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ శనివారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేశ్, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌గౌడ్ తదితరులు ముఖ్య హాజరవుతున్నారన్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.